## వాడవాడకు పువ్వాడ కార్యక్రమాన్ని
# విజయవంతం చేద్దాం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**




రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ రోజు ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు వాడ వాడ పువ్వాడ కార్యక్రమానికి సంబంధించి కార్పొరేటర్లతో, నాయకులతో, కార్యకర్తలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. 2023 జనవరి 1 వ తారీకు నుండి డివిజన్లో పలు సమస్యలను తక్షణ పరిష్కారం కోసం అధికారులను వెంట పెట్టుకొని మంత్రి అజయ్ కుమార్ వాడ వాడ పర్యటించనున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేరుగా మంత్రి ప్రజలను కలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.జె.సి కృష్ణ, కార్పొరేటర్ కమర్తపు మురళి, మంత్రి పి.ఏ రవి కిరణ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, కార్పొరేటర్లు, నగర కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## అభివృద్ధి తోనే రియల్ ఎస్టేట్ బిజినెస్
# సుడా చైర్మన్ విజయ్ కుమార్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని శ్రీ వేంకటేశ్వర గార్డెన్స్, ఎస్టేట్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పొట్ట చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో ఎన్.ఎస్.టి రోడ్ జి.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు హాజరై ప్రారంభించారు. ముఖ్య అతిథులకు శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్, ఎస్టేట్స్ బృందం పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ అండ్ ఎస్టేట్స్ లో పనిచేసే సేల్స్, మార్కెటింగ్ వారికి ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేసుకున్న సిబ్బందికి శాలువా కప్పి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అభివృద్ధిలో ముందున్న రాష్ట్రం ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు ఖమ్మం జిల్లాలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో అభివృద్ధి ఏ విధంగా జరిగింది అనే విషయాన్ని మనమందరం తెలుసుకోవాలని అన్నారు. రియాల్టర్స్, డెవలపర్స్ ప్రతి ఒక్కరు డిటిసిపి అనుమతి పొందిన తర్వాతే వెంచర్ల లో పనులు చేపట్టాలని కోరారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టిన తర్వాత వెంచర్లలో ప్లాట్లు సేల్స్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 36 వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, శ్రీ వేంకటేశ్వర గార్డెన్స్ ఎస్టేట్స్ మార్కెటింగ్ డైరెక్టర్లు, మేనేజింగ్ మేనేజర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర రైతుబందు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మరియు ఇతర నాయకులు నేడు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించు కున్నారు. అనంతరం వారు శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యావత్ దేశ ప్రజలకు అందించేందుకు స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించాలని, బిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పించిన ప్రతి సంకల్పం నెరవేరే విధంగా ఆ భగవంతుడి ఆశీస్సులు వారికి ఉండాలని వారు శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## యస్.యస్.సి పబ్లిక్ పరీక్షాపత్రం మోడల్ మార్చాలి
# టియస్ యుటియఫ్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో పదకొండు పేపర్లకు బదులు ఆరు పేపర్ల ద్వారానే పరీక్షలు నిర్వహించాలని జిఓ విడుదల చేసినది. పరీక్ష పత్రం మూడు సెక్షన్లుగా ఉంటుంది. ఒకటి , రెండు సెక్షన్లలో ఛాయిస్ ఇవ్వలేదు. దీనివల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుంది. కావున ఒకటి, రెండు సెక్షన్లకు కూడా ఛాయిస్ ఇవ్వాలి. అదేవిధంగా మూడవ సెక్షన్ లో ఆరు ప్రశ్నలకు బదులుగా నాలుగు ప్రశ్నలు ఇవ్వాలి .సగటు విద్యార్థిని దృష్టిలో పెట్టుకొని పరీక్షా పత్రం మోడల్ తయారు చేయాలి. సగటు విద్యార్థికి కష్టతరంగా ప్రశ్నాపత్రం రూపొందించారు. కావున జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులు జోక్యం చేసుకొని పరీక్షా పత్రం మోడల్ మార్చి అన్ని సెక్షన్లలో ఛాయిస్ ఉండే విధంగా, విద్యార్థులకి భారం తగ్గించే విధంగా ప్రశ్నాపత్రాన్ని రూపొందించాలని టీఎస్ యుటియఫ్ , ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జీవి నాగమల్లేశ్వరరావు , పారుపల్లి. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ గారికి ఈమెయిల్ ద్వారా వినతిపత్రం సమర్పించారు.

## పేదల పక్ష పాతి
# ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పరోపకారి, పేదల పక్షపాతి ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకుని పేదలకు పెద్ద ఎత్తున ఆర్థిక భరోసా, తోడ్పాటునందిస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎంపీ నామ చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, అశ్వారావుపేట,మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా, కొత్తగూడెం తదితర నియోజకవర్గాలకు చెందిన 104 మంది లబ్దిదారులకు రూ. 45,74,500 మేర మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల వారికి ఆపదలో ఆపన్నహస్తం అందిస్తూ చేయూతనందిస్తున్న ఎంపి నామను రాబోయే కాలంలో మరింత ఉన్నత స్థానంలో ఉండేలా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఎటువంటి కష్టమున్నా నేనున్నాంటూ ముందుకు వచ్చే నామాకు ప్రతి ఒక్కరం అండగా ఉండాలని కూరాకుల కోరారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వైరా, చింతకాని ఎంపీపీలు వేల్పుల పావని, పూర్ణయ్య, చింతకాని, బోనకల్, ఎర్రుపాలెం, కారేపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చేబ్రోలు మల్లిఖార్జున్ రావు, పి. సాంబశివరావు, ఉమాశంకర్, చింతకాని జెడ్పీటీసీ తిరుపతి కిషోర్, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, కారేపల్లి సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, రాజేశ్వరపురం సర్పంచ్ దండా పుల్లయ్య, ముదిగొండ మండల రైతుబంధు అధ్యక్షులు పోట్ల ప్రసాద్, పార్టీ ముదిగొండ మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, చిన్న వీరాస్వామి, దిశ కమిటీ సభ్యులు చింతలచెర్వు లక్ష్మీ, బాణోత్ కుమార్, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, చింతకాని వైస్ ఎంపిపి గురజాల హన్మంతరావు, నాయకులు వనమా విశ్వేశరరావు, పసుపులేటి మోహనరావు, దేగల ఉపేందర్, అనంతసాగర్ సర్పంచ్ నూతలపాటి మంగతాయారు వెంకటేశ్వరరావు, నాయకులు కనకమేడల సత్యనారాయణ, చిత్తారు సింహాద్రి యాదవ్, బత్తుల శ్రీనివాసరావు, తన్నీరు రవికుమార్, బంధం నాగేశ్వరరావు, మంకెన రమేశ్, లగడపాటి రమేష్,పోట్ల శ్రీనివాసరావు, పచ్చా సీతారామయ్య, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, ఎన్. కాళేశ్వరరావు, బొర్రా నర్సింహారావు, సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇన్చార్జి తాళ్లూరి హరీష్, వివిధ మండలాల సోషల్ మీడియా ఇంచార్జ్‌లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.